తరంగాలు
రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి...
94949 23460

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
09 మే 2025
సంపుటి : 2
సంచిక : 301
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## మెడికల్ కాలేజీ ద్వారా
# పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



ఖమ్మం,మే8 (తరంగాలు) ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా

- మిగతా 2లో పేజిలో




## ప్రధాని మోడీ .. ఓ అనికేత్: పవన్ ట్వీట్

2లో

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్

2లో





## పేదల ఇళ్లు కూల్చడం
# హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- మైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్

మిగతా 2లో

హైదరాబాద్,మే8(**తరంగాలు**) హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు



## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు



2లో



## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ

న్యూఢిల్లీ,మే8 (**తరంగాలు**) : భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు.

- మిగతా 2లో పేజిలో



# ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు



- పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా
- శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో
- పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో
- గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం
- పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి

న్యూఢిల్లీ,మే8 (**తరంగాలు**) :పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలనుద

- మిగతా 2లో పేజిలో

## ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం




కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి

2లో

## 11నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర



2లో

- సిఎం చంద్రబాబకు ఆహ్వాన పత్రిక అందచేత
- వివరాలు వెల్లడించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
శుక్రవారం 9-5 -2025

## ప్రధాని మోడీ ..ఓ అనికేత్: పవన్ ట్వీట్

అమరావతి,మే8
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'అనికేత్' - ఒక పేరు, ఒక సంకల్పం. తన సన్యాసి జీవితంలో, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీనియస్ అని సంబోధించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం

న్యూఢిల్లీ,మే8 ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పుర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు- చెబుతున్నారు. రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు.. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు. అక్కడి నుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఇక 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## 11నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర

అమరావతి,మే8 ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరులోని మోద కొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తామని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అమరావతిలో వెల్లడించారు. మే 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు- ఈ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. మరోవైపు.. ఈ జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు గురువారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆహ్వాన పత్రిక అందిజేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజనుల కొంగు బంగారంగా పూజలందుకునే ఈ అమ్మ వారి జాతరను ఏపీ ప్రభుత్వ పండుగగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు- ఆమె వివరిం చారు. అమ్మవారికి పసుపు, కుంకుమ ఇచ్చి మూడు రోజులపాటు- ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గిరిజన సాంప్రదాయ వంటలు అన్నం, పప్పు, బూరెలు, అరిసెలు, అట్లు- నైవేద్యంగా సమర్పిస్తామని చెప్పారు. తెలంగాణాలో సమ్మక్క, సారలమ్మ తరహాలోని ఆంధ్రప్రదేశ్‌లోనూ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు- తెలిపారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా

(మొదటి పేజి (తరువాయి)

ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.
ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు.
అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

(మొదటి పేజి (తరువాయి)

ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.
450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడు కునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు.
కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి



స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైం దన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించా రన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు.
ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళు ్తందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మీతోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు

ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం



(మొదటి పేజి (తరువాయి)

నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతు న్నామని భట్టి విక్రమార్క తెలిపారు .నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగు తుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు.

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే


న్యూఢిల్లీ,మే8 ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరిం చారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్. బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్



'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావ రాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్య లకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టం చేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం.

## వెనక్కి వచ్చిన గగన్‌యాన్ వ్యోగమగామి అజిత్ కృష్ణన్

న్యూఢిల్లీ,మే8 భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి



చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
శుక్రవారం 9-5 -2025

## ఇందిరమ్మ ఇంటికి
# వీళ్ళు అర్హులు కారా



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 8(తరంగాలు) ఖమ్మం: తల్లాడ మండలం: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతంగా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లాడ మండలం,మల్లారం గ్రామానికి చెందిన అద్దంకి వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇంటికి అప్లై చేసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా అద్దంకి వెంకటేశ్వర్లు ఇల్లు సర్వే నుండి ఇది పార్టీకి అనుకూలంగా చేశారో, లేదా కక్షపూరితంగా చేశారు తెలియదు కానీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అర్హుల జాబితా నుండి పేరుతోలగించారు.అనర్హులు అందిపుచ్చుకున్న అవకాశం వీరికి రాలేదు.ఇందిరమ్మ ఇంటికి వీళ్ళు అర్హులు కారా..! లేక అధికారులకు వెళ్లేమైన లంచం ఇవ్వాలా,ఎందుకని వీరి పేరును లిస్టులో నుండి తొలగించారు అధికారులు ఇప్పటికైనా ఆలోచన చేయాలి. రాజకీయ పార్టీల్లో ఉన్న మొదటి దరిద్రం ఏందంటే పేదోడికి ఇల్లు రాకపోవడం.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్ కు వినతిపత్రం అందజేత

హనుమకొండ ప్రతినిధి, మే 8, తరంగాలు: ఈ విద్యా సంవత్సరము ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడు , భాష బోయిన సంతోష్ అన్నారు.ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాడం తో పాటుప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపట్టాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు వివరిస్తూ.. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడు , భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్బన్ లో, రూరల్ లో ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలని పెంచుకోవలసి వస్తే కలెక్టర్ మరియు డిఇఓ.. మరియు పేరెంట్స్ కమిటీ నిర్ణయ అధికారం మేరకు మాత్రమే ఫీజులు పెంచుకోవడానికి "జీవో" నెంబర్ 42 సూచిస్తుందని...ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు అర్హత ఉందని దీన్ని ప్రతి సంవత్సరం తుంగలో తొక్కి పది నుండి 20శాతం వరకు ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని దీనిపై ఈ విద్యా సంవత్సరం దృష్టి సారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు లేని, స్కూల్ గ్రౌండ్, విశాలమైన తరగతి గదులు, వెంటిలేషన్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాష్ రూమ్స్, అర్హత గల టీచర్స్, ఇట్లాంటి అంశాలలో విద్యా సంవత్సరం మానిటరింగ్ చేయాలని దాంతోపాటు జీవో నెంబర్ 1,10,92,42 .. ప్రభుత్వ జీవోలను పగడ్బందీగా అమలు చేసి...డీజీ, ఒలంపియాడ్, ఈటెక్నో, ప్రభుత్వ అనుమతి లేని తోక పేర్లను



తొలగించాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అనుమతులేని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాలకు దిగుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ , భాష బోయిన సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కామ్రేడ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు**

**11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం**

**90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు**

**రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**

ఖమ్మం జిల్లా బ్యూరో/మే 08(తరంగాలు) ఖమ్మం: మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు,హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమీషనర్ సునీల్ దత్,సత్తుపల్లి,వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ...వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని,దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు.వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి,నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే,2024-25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని,దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం,కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా



సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు.రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని,రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని,12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని,



మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు.సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని,మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని,9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు,డ్రిప్ ఇరిగేషన్,స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని,ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డిప్యూటి సీఎం తెలిపారు.రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ....వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు,ఆర్గన్ రిట్రివల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు.ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు,రోజుకు పెరుగుతోందని,దీనిని అరికట్టెందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు.ప్రభు త్వం





ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు.ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు .ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుం టామని అన్నారు.మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు.పేదల వైద్యం,విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు.జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని,అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.రాష్ట్రంలో జాతీయ,స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని,బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని,నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు.మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా,వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తు ందని అన్నారు.ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని,ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు,అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని,ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు.అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని,సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




మాట్లాడుతూ...ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని,చిన్న,చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం,విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు,వైద్య కళాశాల లు,నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా.నరేంద్ర కుమార్,టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ,డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,జెడ్పి సిఇఓ దీక్షా రైనా,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.బి. కళావతి బాయి,ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో పల్టి,వ్యక్తి మృతి



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 8(తరంగాలు) ఖమ్మం :ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి దంసలాపురం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం ధంసలాపురం బ్రిడ్జిడౌన్లో ఆటోపల్టి కొట్టి యువకుడు మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# పారదర్శకంగా పథకాలు అందించాలి

**ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బి.ఆర్.ఎస్ నాయకులు**



నర్సంపేట/నెక్కొండ మే 08 తరంగాలు : రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాస్ పథకాలు పేదలను గుర్తించి ఎలాంటి షరతులు లేకుండా పారదర్శకంగా అందించాలని బి.ఆర్.ఎస్ నాయకులు స్థానిక నెక్కొండ తహసిల్దార్ కి గురువారం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు ఈదునూరి యాకయ్య మరియు మాతంగి రాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన గుంట భూమి లేని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ కమిటీల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అందించాలని డిమాండ్ చేశారు అలాగే రాజీవ్ యువ వికాస్ పథకం ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు అధికారులే స్వయంగా సర్వే నిర్వహించి పేద వర్గాలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లపై ఆంక్షలు పెట్టి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి సగం మందిని అనర్హులుగా ప్రకటిస్తున్నారని కొత్త కొత్త రూల్స్ తో సగం మందికి కూడా దక్కని ఇందిరమ్మ ఇండ్లు 50 శాతానికి పైగా అనర్హులని తేల్చేయడం విడ్డూరం అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 60 గజాల స్థలం కంటే ఎక్కువగా ఉంటే అనర్హులుగా ప్రకటిస్తున్నారని అలాగే రాజీవ్ యువ వికాస్ పేరుతో మరోమారు యువతీ యువకులను సివిల్ స్కోర్ పేరుతో నిరుద్యోగులైన బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ యువతను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా అన్ని వర్గాలకు సబ్సిడీ లోన్లు మరియు పథకాలు అందించి పేద వర్గాలకు న్యాయం చేసిందని ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను పారదర్శకంగా అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ యూత్ అధ్యక్షుడు బొడ్డుపల్లి రాజు నాయకులు ఈదునూరి శ్రీనాథ్ రేగుల అశోక్ గంద్రకోట నరేందర్ బోనాల హరీష్ చెరుకు లెనిన్ యాకన్నతోపాటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**కేక్ కటింగ్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసిన జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు**



జనగామ ప్రతినిధి, మే 08, తరంగాలు :తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా జనగామ చౌరస్థలో ఘనంగా కేక్ కట్ చేసి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో కీలకంగా పని చేసి అందరికి స్ఫూర్తిదాయకంగా ఉండేలా ఎన్. ఎస్.యు.ఐ నుండి ఆయన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ఈ రాష్ట్ర మంత్రిగా ప్రజలకి సేవలందించడం చాలా గొప్ప స్ఫూర్తిదాయకం అన్నారు. వారు జీవితంలో మరింత ఉన్నత స్థానంలో ఉండేలా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల ఆశీర్వాదం ఉండాలని ప్రజల మధ్యలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు లోకకుంట్ల ప్రవీణ్, దూడల సిద్దయ్య, బోరెల్లి సిద్ధులు మోర్తాల ప్రభాకర్ పిట్టల సతీష్ నోముల రాజేష్ జోగు అనిల్ రేవెల్లి శ్రీశైలం కర్ర రాజశేఖర్ బండారు శ్రీనివాస్ వేముల మల్లేష్ ,జక్కుల వేణుమాధవ్ గుజ్జుల మధు , యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నరేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్తీక్, శ్రవణ్, గుణ,అభిషేక్, హరి, పండు, బి.సి సెల్ నాయకులు రాజశేఖర్, కృష్ణ ,మని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**స్థానిక సంస్థ ఎన్నికల్లో వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలి**

**కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**

నర్సింహులపేట, మే 8 తరంగాలు రానున్న రోజుల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బూత్ స్థాయి నుండి కష్టపడి పని చేస్తేనే ఫలితం వస్తుందని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సంస్థ గత పార్టీ నిర్మాణం భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ పార్టీ సిద్ధాంతం ప్రకారం కార్యకర్తలు నడుచుకోవాలని క్రమశిక్షణ పాటించకపోతే ఎలాంటి కార్యకర్తలైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టి పార్టీ చూసుకుంటుందని వారు ఇతబోధ చేశారు. ప్రతి వార్డు నుండి బూతు నుండి క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తేనే ఎన్నికలు నిర్వహణలో ఈజీగా ఉంటుందని వారు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎన్నిక గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని వారి పేర్కొన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తించి పదవులు ఇస్తామని వారు తెలిపారు. కార్యకర్తలు అధైర్య పడవద్దు అని గులాబీ మాటలు విని కెసిఆర్ కు మరోసారి నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ గుండా గాని వెంకన్న గౌడ్ పొన్నం శ్రీకాంత్ దస్రు నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మండల సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ మండల సోషల్



మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్ లింగారెడ్డి రజనీకాంత్ అలవాల శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు రామకృష్ణ ,శ్రీనివాస్, ఉప్పలయ్య ,మల్లయ్య ,వీరన్న, అనిల్, నరేష్ ,ప్రవీణ్ ,మధుకర్ రెడ్డి అవిలయ్య ముఖేష్ ,యాదగిరి బిక్షం, జక్కుల ఉప్పలయ్య, వెన్నం రవీందర్ రెడ్డి నవీన్ ఉపేందర్ గౌడ్ నరేష్ సురేష్ సుమన్ యాకయ్య మున్వర్ వెంకన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు**

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సి.ఎం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**

ఖమ్మం జిల్లా బ్యూరో/మే 08(తరంగాలు) ఖమ్మం :ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు,హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్,హెల్ప్ డెస్క్,ఓల్డెజ్ క్లినిక్,ఐసియూ వార్డు,ఫార్మా విభాగం,ఫిమేల్ వార్డు,ల్యాబ్ లను డిప్యూటీ సీఎం,మంత్రుల బృందం పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు.రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా,ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి,పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా,ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది,ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు.ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి,ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు.వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా



చర్యలు చేపట్టాలని,సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ,వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,వైద్య శాఖ సంచాలకులు డా.నరేంద్ర కుమార్,టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శ్రీ%దర్ రెడ్డి,ఇఇ ఉమామహేశ్వర రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.బి.కళావతి బాయి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, వైద్యాధికారులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వేగంగా ధాన్యం రవాణా

**కొనుగోళ్లు కేంద్రాల నుండి ఖరీదు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలింపు**

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

కేసముద్రం,మే 08,( తరంగాలు) ధాన్యం తరలించడం కోసం ప్రత్యేక అధికారులుగా మరిపెడ క్లస్టర్ సర్కిల్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి,తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్,మహబూబాబాద్ క్లస్టర్ కు మనోజ్,కేసముద్రం క్లస్టర్ కు రమేష్ లకు నియమించి ధాన్యం రవాణా చేయుటకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు సమీక్షలు నిర్వహిస్తూ ధాన్యాన్ని వెంట వెంటనే తరలించడం కోసం సిబ్బందిని కాంట్రాక్టర్స్ ని హమాలీలను సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని తరలిస్తున్నారు.డిమాండ్కు అనుగుణంగా ముందస్తుగా లారీలను సిద్ధం చేసి రెడీగా ఉన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ధాన్యం కొనుగోళ్ల,రవాణా విషయంలో నిత్యం తనిఖీలు పర్యవేక్షణలు చేస్తూ కేంద్రాల నిర్వహకులను సిబ్బందిని హమాలీలను అటు రైతులకు సూచనలు చేస్తూ ఉన్నారు.గురువారం ఉదయం నుండి ధాన్యం కొలుగోలు కేంద్రాల నుండి మరింత వేగంగా రైస్ మిల్లులకు ధాన్యం వెళుతుంది.అన్లోడ్ చేసిన వెంటనే మళ్ళీ లారీలను సంబంధిత అవసరాలు ఉన్న కేంద్రాలకు పంపడం జరుగుతుంది.ఈ ప్రక్రియ నిరంతరం పర్యవేక్షణ చేయడం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,కేసముద్రం మండలం లోనీతాళ్ల



పూనపల్లి,కోరుకొండపల్లి,కల్వల,మహమూద్ పట్నం,ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,రవాణా చేస్తూన్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ,రవాణా చేయు సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...



# ఎస్ హెచ్ వో గా భాధ్యతలు స్వీకరించిన సిఐ లు



ఖమ్మం జిల్లా బ్యూరో/మే 8(తరంగాలు) ఖమ్మం :ఇటీవల జారీ చేసిన సిఐ ల బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం ఎస్ హెచ్ వో లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ టి.కరుణాకర్,ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు,టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా డి.రమేష్ భాధ్యతలు స్వీకరించారు.భాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.

# వాసవి మాతకు పంచామృతాలతో పూజలు



జఫర్గడ్ ప్రతినిధి, మే 8,(తరంగాలు): లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవిమాతకు ఆర్యవైశ్య మహిళలుపంచామృతాలతో విశేష పూజలు చేసారు.జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘంలో కొలువుదీరిన వాసవి అమ్మవారికి రెండో రోజు గురువారం నాడు అమ్మవారిని స్తుతిస్తూలోక కళ్యాణం కోసం పంచామృతాలతో పీఠం అధిపతి అనీల్ ఆధ్వర్యంలోమహిళలు పెద్ద ఎత్తున పూజాధికాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పౌరోహితులు అనీల్ ఈ పూజా కార్యక్రమ విశిష్టతనువివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు




జఫర్గడ్ ప్రతినిధి, మే 8,(తరంగాలు): గురువారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు ప్రారంభమైనది. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ, ఈ క్యాంపులో పిల్లలకి శాస్త్రీయ సంగీత స్టిచ్చింగ్ అండ్ కటింగ్,పెయింటింగ్, చెస్ వంటి ఆటలు, పాటలు, తెలంగాణ కళారూపాలు లాంటి పలు అంశాలు నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకి అవసరమైన నోటుపుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రీ మొత్తం ప్రభుత్వం అందచేస్తుందని, వీటితో పాటు పిల్లలకి స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కావున ఆవాసం లోని పిల్లలు, తల్లిదండ్రులు ఈ సదావకాశన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 25వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో సంగీతం ఇన్స్ట్రక్టర్ శర్మిష్ఠ దేవి,స్టిచ్చింగ్ ఇన్స్ట్రక్టర్ యార మంజుల,సీనియర్ ఉపాధ్యాయిని పసునూరి కవిత,గువ్వల గూడెం హెచ్ఎం పిట్టల మహేందర్,సీఆర్పీ రమాదేవి,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజేంద్రమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన రూరల్ సీఐ సర్వయ్య



కేసముద్రం,మే 08,( తరంగాలు) కేసముద్రం లోని పోలీస్ స్టేషన్ కు దగ్గరగా చలివేంద్రంను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ప్రారంభించారు. కేసముద్రం పోలీసులు మరియు ప్రజల సహకారంతో చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ సర్వయ్య మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. అవసరం ఉంటే తప్ప బయటికి రాకూడదని అన్నారు.అలాగే ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కరుణాకర్,కిరణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ వల్లే అన్యాయం జరుగుతోంది

## మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్




పాలేరు ఆర్సీ 08మే (తరంగాలు) తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి వల్ల మాదిగల న్యాయం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే న్యాయం జరుగుతుందని, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్ చేశారు. కూసుమంచి మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ.. 30 సంవత్సరాల మాదిగల నిర్విరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి వల్ల మాదిగలకు న్యాయం జరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్లో మందకృష్ణ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రోస్టర్ పాయింట్ 6 శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేదుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని సూచించారు. వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి ఒకరు వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో జిల్లాల వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత, తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి ప్రకటన చేశారు. అదేవిధంగా ఆంధ్రలో ఎస్సీ వర్గీకరణలో చంద్రబాబు నాయుడు వల్ల మాదిగల అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణ ఉద్యమం చేసింది మాదిగలైతే లాభం జరిగింది. ఆంధ్రలో మాలలకు అని అన్నారు. రోస్టర్ లో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాల్సిందిగా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామని తెలిపారు. ముందు నుంచి మాదిగలు మీ కూటమిలో భాగస్వామ్యం ఉన్నప్పటికీ మీరు మాదిగలను విస్మరించడం అన్యాయం, ఇప్పటికైనా మీరు దాని సరిచేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. 2026లో జరిగే జనాభా లెక్కల్లో ఆంధ్రాలో జిల్లాల వారిగా వర్గీకరణతో పాటు తెలంగాణలో కూడా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా మే నెలలో పెరేడ్ గ్రౌండ్ లో విజయోత్సవ సభ జరపాలని మేము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ ఉన్నామని కోరారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో ఎస్సీ వర్గీకరణ విజవోత్సవ సంబరాలు చేస్తున్నామని, గురువారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి లో స్వీట్లు పంపిణి చేసి, సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ, జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, శ్రీనివాస్, నందిపాటి గురువయ్య, నందిపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ లక్ష్యం ఉగ్రవాదం అంతమే కాదు అఖండ భారత్ పునరుద్ధరణ కూడా కావాలి

**పహల్గాం ఉగ్రదాడిలో భర్తను చంపి భార్య నుదిటి సింధూరాన్ని చెరిపిన దుశ్చర్యకు ప్రతీకారమే ఆపరేషన్ సింధూర్.**

**ఇకపై ప్రపంచంలోని ఏ ఒక్క వ్యక్తి రక్తపు బొట్టు కూడా ఉగ్రదాడిలో చిందొద్దు.**

**ఉగ్రవాదాన్ని పెంచి పోషించి ప్రపంచానికే కంటిలో నలుసులా తయారైన పాకిస్తాన్ అస్తిత్వాన్ని, ఉనికిని ప్రపంచ చిత్ర పటం లో లేకుండా చేయాలి**

**బెలూచిస్తాన్ స్వతంత్ర దేశంగా అవతరించడానికి భారత్ సహకరించాలి. పాక్ ఆక్రమిత కాశీర్నే కాదు పాకిస్తాన్ ను కూడా భారతదేశంలో విలీనం చేయాలి.**

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్‌బి**



కేసముద్రం,మే 08,( తరంగాలు) ఉగ్రదాడి కి ప్రతీకారంగా భారత్ చేపడుతున్న ప్రతీకార చర్యలపై గురువారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ స్పందించి, మీడియాతో మాట్లాడుతూ భారతీయులనే కాదు ప్రపంచంలోని ప్రతి ఒక్కరిని దిగ్భ్రాంతికి గురి చేసిన ఏప్రిల్ 22నాటి అతి ఘోరమైన వహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ వ్యూహాత్మకంగా తీసుకుంటున్న చర్యలు సముచితమైనవే నని సంతృప్తి వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో భర్తను భార్య ముందే చంపేసి వారి నుదుటి సింధూరాన్ని చెరిపేసిన ఉగ్రవాదుల అంతానికి ఆ సిందూరం పేరు తో భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టి తొమ్మిది ఉగ్రవాద స్థావరాల పై మిస్సైల్లతో దాడి చేసి వాటిని ధ్వంసం చేసి ఇప్పటికీ 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు పెట్టడం హర్షనీయమన్నారుకానీ ఇది సరిపోదని ఉగ్రవాదం పూర్తిగా అంతం అనేది, ఉగ్రవాదానికి పుట్టినిల్లు అయిన పాకిస్తాన్ అస్తిత్వం,ఉనికిని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేసినప్పుడు మాత్రమే సాధ్యం అవుతుందని వివరించారు. ఇది జరగాలంటే పాకిస్తాన్ భూభాగంలో 40 శాతం ఉన్న బెలూచిస్థాన్ ప్రజలు దశాబ్ద కాలం నుంచి స్వతంత్ర దేశం కోసం ఉద్యమిస్తున్నారని, అక్కడ నివసించే వారిలో హిందువులే అధికంగా ఉంటారని,వారి ఆకాంక్షల మేరకు మన భారత ప్రభుత్వం కూడా సహకరించి బెలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా అవతరించడంలో సహకరించి వాళ్ళ కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. అంతేకాదు మిగిలిన పాకిస్తాన్ భూభాగాన్ని ,పాక్ ఆక్రమిత కాశ్మీర్ తో యుక్తంగా మొత్తం మన భారతదేశంలో విలీనం చేసి అఖండ భారత్ ఏర్పాటుకు పునాదులు వేయాలని సూచించారు. ఉగ్ర దాడి నేపథ్యంలో దాని అంతానికి ప్రపంచ దేశాలన్నీ తమ ఇంటలిజెన్స్ లను రంగంలోకి దింపడమే కాకుండా మన భారత్ కు సంఘీభావం తెలుపుతున్న తరుణంలో, ఈ సమయాన్ని భారత్ అవకాశంగా మలుచుకోని అఖండ భారత్ ఏర్పాటుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సురేందర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# విజయవంతంగా మూడవరోజు వేసవి శిక్షణ తరగతులు





కేసముద్రం, మే08,( తరంగాలు)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ నందు వేసవి శిక్షణ తరగతులు మూడవరోజు కార్యక్రమం అత్యంత ఆహ్లాదంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ అయినా క్యారమ్స్ చెస్ స్కిప్పింగ్లను ఆడిపించడం జరిగిందని. అదేవిధంగా ఇంగ్లీషులో కమ్యూనికేషన్ స్కిల్స్ ఏ విధంగా పెంపొందించుకోవాలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు భద్ర సింగ్, విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని అదేవిధంగా సిలబ పద్ధతిలో గణితాన్ని ఏ విధంగా చేయాలి అంటూ గణితం అంటే భయాన్ని పోగొట్టేటువంటి పద్ధతిలో అత్యద్భుతంగా గణిత పాఠాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు యాదగిరి మరియు మదన్మోహన్, వివరించడం జరిగిందని అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మి కుమారి మేడం, విద్యార్థులకు నీతి కథలు డిజిటల్ బోర్డు ద్వారా చూపించి దానిమీద చర్చించడం జరిగిందని. దీంతోపాటు విద్యార్థులకు మంచి రుచికరమైనటువంటి అల్పాహారాన్ని కూడా అందించడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు బి రాజు, తెలపడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి రాజు, ఆగుర్తి సురేష్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## 20వ తేదీ దేశవ్యాప్త సమ్మె వ్యవసాయ మార్కెట్ కు సెలవు ఇవ్వాలి

ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు

జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



కేసముద్రం, మే 08,( తరంగాలు)కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డికి మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె ఉన్నందున వ్యవసాయ మార్కెట్ కు సెలవు ఇవ్వాలని కోరుతూ ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, మాట్లాడుతూ కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వము పెట్టుబడిదారీ,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా చేసిందని వాటిని రద్దు చేయాలని అదేవిధంగా అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడాన్ని,అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం, చేయకపోవడాన్ని నిరసిస్తూ ఇట్టి సమ్మెలో కార్మికులందరూ పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.బానోత్ కిషన్ నాయక్,నేరడ వీరస్వామి,అంగోత్ భద్ర,బి రాజా,జి యాకూబ్, ఎన్ వెంకన్న,డి వీరన్న,ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే "ధనుంజయ్ రెడ్డికి వేధింపులు"

ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న పాలకులు


మీడియా స్వేచ్ఛకు భంగం కలిగితే ఊరుకునేది లేదు

తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ



హైదరాబాద్,మే 8, తరంగాలు: ప్రభుత్వ పరిపాలన తీరును ఎండగడుతూ వార్తలు రాస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి జర్నలిస్ట్, ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తన ఇంటిపై పోలీసులు దాడి చేశారని, వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. గురువారం హైదరాబాదులోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకలను దేశవ్యాప్తంగా పాలకులు తమ పలుకుబడిని ఉపయోగించి గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. మీడియా స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రభుత్వాలకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగితే జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా ఒకటై పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,మేధావులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను హరించబోమని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకులే వీలైనప్పుడల్లా జర్నలిస్టులపై దాడులకు తెగబడటం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రచురించినందుకు ఎంతో మంది జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని గుర్తు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బేషరతుగా ధనుంజయ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్



కేసముద్రం, మే 08,( తరంగాలు) కేసముద్రం మండలంలోని హరిహర గార్డెన్లో మహబూబాబాద్ మండలం,మల్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీమతి %ి% శ్రీ లింగంపెల్లి మల్లికాంబ – రమణయ్య యాదవ్ ల కుమారుడి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.స్థానిక నాయకుల ఆహ్వానంపై వారు ఈ వేడుకలకు హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ,వివాహం ఓ పవిత్రమైన బంధం. కుటుంబ విలువలు, సాంప్రదాయాలను నిలబెట్టే వేడుకలు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయి, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎర్రబెల్లి తీరు!

బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలను ఖండించిన యువజన కాంగ్రెస్ నేత

మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడమే బి.ఆర్.ఎస్ విజనా..?

24 గంటల కరెంట్ ఇచ్చింది చెప్పే ముందు బకాయిల సంగతేంది..?

లేని గొప్పలు కాదు ఉన్న నిజాలు చేప్పే దమ్మున్న ప్రభుత్వం కాంగ్రెస్

యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట ప్రతినిధి, మే 08,తరంగాలు :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. గురువారం విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో కుల్ల యాకాంతం మాట్లాడుతూ లేని గొప్పలు చెప్పి మిగులు రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా పాలనలో జరుగుతున్న సంక్షేమాన్ని గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన చేస్తున్న ప్రజా ప్రభుత్వంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలపై యాకాంతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడిగా దయాకర్ రావు ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న పాలనను గురించి పూర్తిగా అవగాహన ఉన్నప్పటికీ కేవలం ప్రతిపక్ష హోదాలో ఉన్నామనే కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై , సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తగదని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తును పూర్తిగా నాశనం చేసేందుకు ప్రధాన కారణమైన కాళేశ్వరం గురించి గొప్పలు చెబుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావు చరిత్రలో ఇంత తక్కువ కాలంలో ఏక్కడ్కైనా ఈ స్థాయిలో నిర్మించిన భారీ ప్రాజెక్టు కుంగిపో యిందా.. అనే విషయాన్ని కూడా ప్రజలకు చెబితే ఆయనకు ఉన్న చిత్తశుద్ది నిరూపితమ య్యేదని అన్నారు. లక్ష కోట్లకు పైగా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని కాళేశ్వరం పేర నది రొడ్డన పడేసిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలోని నాయ కులు నేడు నీతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించేలా కుట్రలకు పాల్పడుతున్న విషయాన్ని ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కరేంట్ 24 గంటలు ఇచ్చినట్లు గొప్పలు చెబుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావు నాడు కాంగ్రెస్ నాయ కులు సబ్ స్టేషన్లలోకి వెళ్లి రికార్డులు చూసినపుడు రాష్ట్రంలో ప్రజలంతా గత పాలన బాగోతం చూశారనే విషయాన్ని మరిచిపోయి మాట్లాడడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అప్పులు చేసిన ప్రతి సంక్షేమయాన్ని గొప్పగా చెప్పుకున్న బిఆర్ఎస్ నేతలు వాటి కారణంగానే నేడు రాష్ట్రం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదనే విషయాన్ని ఎందుకు చెప్పలేక పోతున్నారని ప్రశ్నించారు.గత పాలనలో రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇచ్చి సకాలంలో డబ్బులు చెల్లించకుండా నెలల తరబడి చెప్పుల రిగేలా తిప్పించుకున్న నేతలు ఈ నాడు రైతులు ధాన్యం అమ్ముకున్న వారం రోజుల లోపే ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న రైతులకు డబ్బులు చెల్లించడమే గాక ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా సన్నాలకు ఒక క్వింటాకు రూ. 500లను బోనస్‌గా ఇచ్చి రైతు ప్రభుత్వంగా రైతుల మన్ననలు పొందడాన్ని జీర్ణించుకులేని బిఆర్ఎస్ నేతలు పనికిరాని విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు ఎన్ని చేసినా మీ నాటకాలు నమ్మడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని అర్థం చేసుకుంటే మంచిదని కుల్ల యాకాంతం సూచించారు.

# క్షేత్రస్థాయి సిబ్బంది తలసీమియా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన ర్యాలీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్




మహబూబాబాద్, మే 8, (తరంగాలు) ప్రపంచ తలసీమియా దినోత్సవం సందర్భంగా గురువారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిడ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ర్యాలీ ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ 2025 ప్రపంచ తలసేమియా దినోత్సవం యొక్క థీమ్ తలసేమియా కోసం కలిసి సమాజాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం అని . ఈ థీమ్ తలసీమియాతో బాధపడు తున్నవారికి మద్దతు ఇవ్వడానికి సమిష్టి ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. జిల్లాలో దాదాపుగా 167 మంది చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారని , ఇది ఒక జన్యు సంబంధమైనటువంటి వ్యాధి అని, వ్యాధితో బాధపడుతున్నవారు, వారి కుటుంబ సభ్యులు జన్యు పరీక్షలు చేయించుకోవాలని అలాగే మేనరిక వివాహాలు కూడా సరికాదన్నారు. వీరికి తరచుగా రక్త మార్పిడి అవసరము ఉంటుందన్నారు. నెలల వయస్సులోనే ఈ వ్యాధి లక్షణాలను మనం గుర్తించవచ్చునని వీరిలో ఎదుగుదల సరిగా ఉండదని మోహం పీక్కుపోయినట్లుగా ఉండి నీరసంగా ఉంటారని తొందరగా అనారోగ్యం బారిన పడతారన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,మాట్లాడుతూ వీరికి ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి రక్త మార్పిడి అవసరం ఉంటుందని అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు, వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు అలాగే గర్భవతి కావాలనుకున్నప్పుడు తప్పనిసరిగా తలసీమియా స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహబూబాబాద్ సిబ్బంది, టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిసి సిబ్బంది, టీ హబ్ మేనేజర్ అనురాధ, హెచ్ ఈ ఓ కేవిఎన్ స్వామి, రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవి రాజు, హెల్త్ అసిస్టెంట్ లు లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ బ్రహ్మాచారి , ల్యాబ్ టెక్నీషియన్లు ,ఏఎన్ఎంలు ,ఆశాలు, ఫిజియో థెరపిస్ట్ లు, డిఐఈసిగ మేనేజర్ విజ్ఞేశ్వర్ తదితరులుపాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి




చెన్నారావుపేట మే 8 (తరంగాలు) నిబంధనలకు విరుద్ధంగా, మద్యం సేవించి వాహనాలు నడిపిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి వాహనదారులను హెచ్చరించారు.గురువారం చెన్నారావుపేట మండలంలోని పాత ముగ్గురంపురంలో ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్ సరైనటువంటి పేపర్లు లేనటువంటి వాటికి ఫైన్ విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ..తాము క్షేమంగా ఉండటంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. మద్యం సేవించడం వలన ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిసిన ఎవరూ లెక్క చేయడం లేదన్నారు.దీనివల్ల ఏటా 7.5 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారని తెలిపారు. మద్యం వల్ల రొమ్ము, పెద్ద పేగు, అన్నా వాహిక కాలేయం,నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం జరుగుతుందని వైద్యులు చెబుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై రోహిత్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వ దౌర్జన్యంపై జర్నలిస్టుల నిరసన

సాక్షి ఎడిటర్ దనుంజయరెడ్డి ఇంటిపై
ఏపీ పోలీసుల దాడికి నిరసనగా
నల్లగొండలో జర్నలిస్టుల నిరసన

నల్లగొండ గడియారం సెంటర్లో నల్ల బ్యాడ్జిలు ధరించి జర్నలిస్టుల ర్యాలీ

పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా , ఫొటో వీడియో జర్నలిస్టులు




నల్గొండ ఆర్సి, మే 8,తరంగాలు: సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యం చేయించడాన్ని ఖండిస్తూ జర్నలిస్టులు నల్లగొండ పట్టణం పెద్ద గడియారం సెంటర్‌లో గురువారం ర్యాలీ నిర్వహి ంచి నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షి బ్యూరో ఇన్‌చార్జి చింతకింది గణేష్, ఎడిషన్ ఇన్‌చార్జి బొడ్డు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తప్పులను ఎత్తి చూపితే ఏపీ ప్రభుత్వం పోలీసులతో సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై దాడులు చేయించడం సమంజసం కాద న్నారు. ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా జర్నలి స్టులను జాగృత పరిచి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు.వాస్తవాలను వెలికి తిసి పత్రికల్లో రాస్తే ఏపీ ప్రభుత్వం కక్షకట్టి అక్రమ కేసులు పెట్టి వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.సాక్షి టీవీ ప్రతినిధి పాశం అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలికి తీస్తున్న సాక్షి మీడియాపై, సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై దాడులు చేయించడం దారుణమైన విషయమన్నారు. ప్రభుత్వం తన తీరు మార్చుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సంఘాల బాధ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, గుండగోని జయశంకర్‌లు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలను వెలికితీస్తే ప్రభుత్వం బెదిరించే విధంగా దాడులు, అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. అక్రమ కేసులు, దాడులు చేస్తే జర్నలిస్టు సంఘాలు ఉపేక్షించవన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఫయిమ్, రాతికింది అంజయ్య, మాదురి యాదయ్య, గాదె రమేష్, వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కట్టాసుధాకర్, జిల్లా యాదయ్య, వంగాల శ్రీనివాసరెడ్డి, మీసాల శ్రీనివాస్, ఆవుల లక్ష్మయ్య, తుమ్మనగోటి వెంకట్, రాంప్రసాద్, శేఖర్, మధు, రవి, వేణు, శివశంకర్, నవీన్‌రెడ్డి, రషీద్, ఫొటో జర్నలిస్టులు కంది భజరంగ్ ప్రసాద్, కంది శ్రీనివాస్, భవాని ప్రసాద్, బత్తుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిబి అధికారిగా బెదరింపులు

కూపీ లాగితే లేడీ పోలీస్ పాత్ర ఉన్నట్లు గుర్తింపు

విశాఖపట్నం,మే8విశాఖపట్నంలో నకిలీ ఏసీబీ అధికారి కలకలం సృష్టించాడు.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖలోని ఆదర్శనగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటూ..రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణిని కలిసి.. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకుని.. మీ ఆఫీస్‌లో అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉందంటూ బెదరించాడు.. అయితే, ఏసీబీ అధికారినంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన అతడిని విశాఖ పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే, నకిలీ ఏసీబీ అధికారి కేసులో సంచలన అంశాలు వెలుగు చూస్తున్నాయి.. నకిలీ ఏసీబీ అధికారి కేసులో ఊహించని ట్విస్ట్ వచ్చింది. నకిలీ ఏసీబీ వెనుక కిలాడీ లేడీ ఖాకీ ఉన్నట్టుగా అధికారులు చెబుతన్నారు.. ఆ కిలాడీ లేడీ ఖాకీ ఎవరో కాదు.. గతంలో నోట్ల మార్పిడి కేసులో సంచలనంగా మారిన రిజర్వుడు ఇన్స్పెక్టర్ స్వర్ణలత.. ఈ ఘటనతో లేడీ పోలీస్ స్వర్ణలత తన తీరు మార్చుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. సస్పెండ్ అయ్యి జైలుకి వెళ్లొచ్చినా ఆమె వ్యవహార శైలిలో మార్పురాలేదు. మధురవాడ సబ్ రిజిస్టర్‌ను బెదిరించిన కేసులో ఈమె పాత్ర ఉందని తేల్చారు పోలీసులు... నకిలీ ఏసీబీ సుధాకర్ ను అడ్డుపెట్టుకొని డబ్బుల కోసం ఈ ఆగడాలకు దిగారట.. సుధాకార్ కాల్ లిస్ట్ ఆధారంగా స్వర్ణలత బండారం బట్ట బయలు అయినట్టు- అయ్యింది.. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు స్వర్ణలత.. ఈ వ్యవహా రంలో వెలుగు చూడడంతో కిలేడీ లేడీ పోలీస్ పరారీలో ఉన్నారు. దీంతో, స్వర్ణలత కోసం పోలీసుల ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు..

# గుజరాత్ ఖావ్డా వద్ద డ్రోన్ పేలుడు

అప్రమత్తం అయిన భద్రతా బలగాలు

అహ్మదాబాద్,మే8 ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుకుచుపడింది. ఈ దాడులతో ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో అనుమానాస్పద పేలుడు సంభవించింది. దీంతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ఖావ్డా ఇండియా బ్రిడ్జి సరిహద్దు ప్రాంతంలో గురువారం ఉదయం డ్రోన్ పేలుడు సంభవించింది.

# పాక్‌తో సరిహద్దుల వద్ద గట్టి నిఘా

రాజస్థాన్ సరిహద్దు మూసివేత- వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక




న్యూఢిల్లీ,మే8ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతు న్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానా స్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పూర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూ నికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

# బలూచీలో వరుస దాడులు

ఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం




ఇస్లామాబాద్,మే8 బీఎల్‌ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్‌ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.

వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్‌ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్‌ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్‌ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్‌ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు



న్యూఢిల్లీ,మే8( భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ దేశ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ ఇండియాకు వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన భారత్‌కు విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న 20వ ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ- అవ్వనున్నారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ.. అరాగ్చీకి సాదర స్వాగతం పలికింది. ఈ నేపథ్యంలోనే జై శంకర్ తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ' విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీకి సాదర స్వాగతం. ఆయన ఢిల్లీలో జరుగుతున్న ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొనడానికి వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు అవుతోంది. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య సంబంధాలను రివ్యూ చేసుకుని, మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తాం' అని వెల్లడించారు.

ఇక, ఈ కార్యక్రమం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరగనుంది. పలు కీలక విషయాలపై రెండు దేశాల మంత్రులు చర్చించే అవకాశం ఉంది. ట్రేడ్, ఎనర్జీ, కనెక్టివిటీ-తో పాటు- రీజనల్ కోఆపరేషన్‌పై చర్చ జరగనుంది. కాగా, అరాగ్చీ ఇరాన్ విదేశాంగ మంత్రిగా 2024లో బాధ్యతలు చేపట్టారు. విదేశాంగ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియా రావటం ఇదే మొదటి సారి. ఈ రోజు జాయింట్ కమిషన్ మీటింగ్ అయిపోగానే ఆయన రాష్ట్రపతి భవన్ వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది మర్మును కలవనున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper



## సంపాదకీయం

# పివోకె స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ది చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్కు దారికి తేవాలంటే

శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాంయగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్

సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు.

ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

# మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

**- ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ**

**-విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం**




న్యూఢిల్లీ,మే8 ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. కానీ మధ్యంతర రక్షణ కల్పించేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. అప్పటి వరకు మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. మధ్యంతర బెయిల్‌పై మళ్లీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత 13వ తేదీన సుప్రీం కోర్టు విచారణ జరిపి మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది

# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

**అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**


**ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు**



హైదరాబాద్,మే8 అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్య తను ప్రపంచానికి తెలుపడంతో పాటు– తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది. కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్ట థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల







14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు– చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.




## గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై: పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ (గురువారం) నష్టాలతో ముగిశాయి. అయితే, భారత స్టాక్ మార్కెట్లు చాలా స్థిరంగా ఉన్నాయనే చెప్పుకోవాలి. నిన్న ఆపరేషన్ సిందూర్ మొదలై పాకిస్థాన్ మీద భారత్ దాడి చేసినప్పటికీ భారత మార్కెట్లు ఏమాత్రం జంకలేదు. అలాగే ఇవాళ కూడా పొరుగుదేశంతో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ భారత మార్కెట్లు మొదటి అర్ధభాగం వరకూ చాలా స్థిరంగా కొనసాగాయి. అయితే, మార్కెట్ క్లోజింగ్ కు దాదాపు గంట సమయం ఉందనగా మార్కెట్లలో ఒత్తిడి ఏర్పడింది. మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో చివర్లో మార్కెట్లు డీలా పడ్డాయి. ఈ నేపథ్యంలో నిఫ్టీ 140.60 పాయింట్లు కోల్పోయి 24,273.80 వద్ద ముగియగా, సెన్సెక్స్ 411.97 పాయింట్లు క్షీణించి 80,334.81 దగ్గర ముగిసింది. నిఫ్టీలో అతిపెద్ద



నష్టాలు చవిచూసిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, ఎటర్నల్, ఎం అండ్ ఎం, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి.

## పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఎంతంటే..




బిజినెస్ న్యూస్: బంగారం వెండి కి మార్కెట్ లో ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. గత కొంత కాలం నుంచి గోల్డ్, సిల్వర్ ధరలు పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత మూడు నాలుగు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం బంగారం, వెండి ధరలు పెరిగాయి. పసిడి లక్ష రూపాయలు దాటింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మరో రూ.1,000 పెరిగి రూ.1,00,750కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం సైతం రూ.1,050 పెరుగుదలతో రూ.1,00,350కి ఎగబాకింది. కిలో వెండి కూడా రూ.440 పెరిగి రూ.98,940 ధర పలికింది. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించనుందన్న అంచనాలతో అంతర్జాతీయంగా వీటి ధరలు మళ్లీ ఎగబాకడం, భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారానికి దేశీయంగా డిమాండ్ పెరగడం ఇందుకు ప్రధాన కారణం. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 3,369 డాలర్లు, వెండి 32.81 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

కాగా గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 90,760గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 99,010గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ.90,760, రూ.99,010
చెన్నై- రూ.90,760, రూ.99,010
బెంగళూరు- రూ.90,760, రూ.99,010
పుణె- రూ.90,760, రూ.99,010
అహ్మదాబాద్- రూ.90,810, రూ.99,060
భోపాల్- రూ.90,810, రూ.99,060
కోయంబత్తూర్- రూ.90,760, రూ.99,010
పట్నా- రూ.90,810, రూ.99,060
సూరత్- రూ.90,810, రూ.99,060
పుదుచ్చేరి- రూ.90,760, రూ.99,010

## భారత్ బేఫికర్ పాక్ బేజార్

**పహల్గాంలో తీవ్రవాదుల దాడికి ప్రతీకారంగా అపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులు జరిపిన ప్రభావంతో పాక్ స్టాక్ మార్కెట్.... భారత్ బేఫికర్ పాక్ బేజార్**

**ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్ కుదేలు.. ఒడుదుడుకుల్లోనూ 105 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్**




ముంబై: పహల్గాంలో తీవ్రవాదుల దాడికి ప్రతీకారంగా అపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం మెరుపు దాడులు జరిపిన ప్రభావంతో పాక్ స్టాక్ మార్కెట్ బుధవారం కుప్పకూలింది. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని కేఎసఈ-100 ఇండెక్స్ ప్రారంభ ట్రేడింగ్‌లో 6,500 పాయింట్లకు పైగా (దాదాపు 6 శాతం) పతనమైంది. చివరికి 3.13 శాతం నష్టంతో ముగిసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ భారీ ఒడుదుడుకులకు లోనైనప్పటికీ చివరికి లాభాల్లో ముగిసింది. ప్రారంభ ట్రేడింగ్‌లో 700 పాయిం ట్ల మేరకు క్షీణించి 80,000 కన్నా దిగజారిన సెన్సెక్స్ చివరికి 105.71 పాయింట్ల లాభంతో 80,746.78 వద్ద స్థిరపడింది. బ్యాంకింగ్, ఆటో షేర్లలో కొనుగోళ్లు మార్కెట్ లాభాలకు ఊతం ఇచ్చాయి. నిఫ్టీ 34.80 పాయింట్లు లాభపడి 24,414.40 వద్ద ముగిసింది.

# నా కెరీర్ చివరి స్టేజీలో ఉంది

**- వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు**
**-చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ**



తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ తన కెరీర్ చివరి దశలో ఉందని, రిటైర్మెంట్ సమయం దగ్గర పడిందని హింట్ ఇచ్చాడు. ప్రేక్షకులకు ధోని కృతజ్ఞతలు తెలిపాడు. గత నాలుగేళ్ల నుంచి ఐపీఎల్ ప్రారంభం, ముగింపు సమయాలలో చర్చకు వచ్చే అంశం ఎంఎస్ ధోని రిటైర్మెంట్. బుధవారం కేకేఆర్‌పై మ్యాచ్ తర్వాత ధోనీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ‘ ఎల్లప్పుడూ అభిమానుల నుంచి ప్రేమ పొందుతున్నాను. వారు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారు. అయితే నా వయసు 42 ఏళ్లు అని మర్చిపోకండి. ఇప్పటికే సుదీర్ఘకాలం క్రికెట్ ఆడేశాను. చాలా మందికి నా చివరి మ్యాచ్ ఎప్పుడు అనేది తెలియదు (నవ్వుతూ..). కనుక అభిమానులు వచ్చి నా ఆట చూడాలనుకుంటున్నారని’ అన్నాడు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కెరీర్ చివరి దశలో ఉన్నానన్న విషయాన్ని అంగీకరించక తప్పదు. ఈ వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. ఈ ఐపీఎల్ ముగిసిన తర్వాత 6 నుంచి 8 నెలలు కష్టపడి వర్కౌట్ చేస్తాను. నా శరీరం ఒత్తిడిని తట్టుకోగలదా, ఆడేందుకు సహకరిస్తుందా లేదా అని చూడాలి. అకానీ రిటైర్మెంట్‌పై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. అభిమానులు నాపై చూపే ప్రేమ, చూపించే ఆధరణ ఎన్నటికీ మరిచిపోలేదు” అని ధోనీ వ్యాఖ్యానించారు. మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. ఓ దశలో రెండు వందల మార్క్ దాటుతుందనిపించినా.. సీఎస్కే బౌలర్లు చివర్లో కట్టడి చేయడంతో కేకేఆర్ బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయారు.

# ఆలోచించాకే రిటైర్మెంట్‌పై నిర్ణయం

**టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్?గా టెస్టు ఫార్మాట్?కు రిటైర్మెంచ్ ప్రకటించి ఫ్యాన్స్?కు షాకిచ్చాడు. సుదీర్ఘ ఫార్మాట్? నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం సింపుల్?గా ఇన్?స్టాగ్రామ్?లో ప్రకటించాడు. ఈ నేపథ్యంలో రోహిత్ తాజాగా ఓ యూట్యూబ్ పాడ్?కాస్ట్?లో పాల్గొన్నాడు. ఇందులో టెస్టు కెరీర్, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి రోహిత్ పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్ అద్భుతమైన ఆట అని రోహిత్ అన్నాడు. రెడ్ బాల్ క్రికెట్? ఆడడం తనకు ఫుల్ మజానిస్తుందని పేర్కొన్నాడు. ‘టెస్టు క్రికెట్ అనేది ఛాలెంజింగ్ గేమ్. అదే అసలైన క్రికెట్. టెస్టు మ్యాచ్ గెలిచినప్పుడు వచ్చే కిక్కే వేరు. ఫుల్ మజా వస్తుంది. నా కెరీర్?లో 60-65 టెస్టులు ఆడి ఉంటా. అందులో ఎన్ని మ్యాచ్?ల్లో గెలిచానో అన్నింటినీ బాగా సెలబ్రేట్ చేసుకున్నాం’ అని రోహిత్ అన్నాడు. ఈ పాడ్?కాస్ట్?లో 2023 వన్డే వరల్డ్?కప్ హార్ట్?బ్రేక్ గురించి చెప్పాడు. ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత దాదాపు 15 రోజులు ఒంటరిగా గడిపానని అన్నాడు. ‘అసలు ఆ ఫైనల్ ఎలా ఓడిపోయామో అర్థం కాలేదు. నిరాశకు గురయ్యా. దీంతో విదేశాలకు వెళ్లిపోయా. 10-15 రోజులు ఎవ్వరినీ కలువలేదు. ఓటమిని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఆ వరల్డ్?కప్? కోసం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్నాం. కానీ, అది మన చేతుల్లోంచి జారిపోయింది’ అని వరల్డ్?కప్ ఓటమి గురించి చెప్పాడు. ఇదే పాడ్?కాస్ట్?లో ఫ్యూచర్ ప్లాన్? గురించి అడగ్గా హిట్?మ్యాన్ రిప్లై ఇచ్చాడు. 2023లో మిస్? అయిన టార్గెట్, 2027లో ఛేదించాలనుకుంటున్నావా? అని హోస్ట్ అడగ్గానే, రోహిత్ ‘కచ్చితంగా’ అంటూ జవాబిచ్చాడు. ‘2027 వన్డే వరల్డ్?కప్?లో ఆడాలని నా మనసులో ఉంది. 2023లో మిస్సైన ట్రోఫీ 2027లో సాధిస్తే నిజంగా బాగుంటుంది’ అని రోహిత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. రోహిత్ రిటైర్మెంట్?పై చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ స్పందించాడు. ‘టెస్టులకు రిటైర్మెంట్ ఇవ్వాలనేది ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఫామ్ కోల్పోవడంతో గుడ్ బై చెప్పాడనే రూమర్లు కరెక్ట్ కాదు. తొందరపడి తప్పుకోలేదు. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వరల్డ్? టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉంటుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా’ అని దినేశ్ వెల్లడించారు.



# టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన నితీష్ రాణా



రాజస్థాన్ జట్టులోకి లువాన్-డ్రే ప్రిటోరియస్ రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ 2025 చాలా దారుణంగా ఉంది. ఆ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు రాజస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. నిజానికి నితీష్ రాణా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. నితీష్ రాణా స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన బలమైన ఆటగాడిని జట్టులో చేర్చారు. రాజస్థాన్ స్టార్ ఆటగాడు నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రాజస్థాన్ రాయల్స్ 19 ఏళ్ల దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం ఆటగాడు లువాన్-డ్రే ప్రిటోరియస్‌ను జట్టులోకి చేర్చుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఉన్నారు. ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు ఉండగానే.. మరో ఎడమచేతి వాటం బ్యాటర్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేర్చుకుంది. లువాన్ ఇప్పటికే దక్షిణాఫ్రికా ప్రీమియర్ టీ20 క్రికెట్ లీగ్ అయిన %జూూ%20లో పార్ల్ రాయల్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. %జూూ%20 2025లో ప్రిటోరియస్ క్రికెట్ అభిమానులలో చాలా ఖ్యాతిని సంపాదించాడు. తన మొదటి ఎలైట్ ఫ్రాంచైజ్ టోర్నమెంట్ ఆడిన ఈ యువకుడు 166.81 స్ట్రైక్ రేట్‌తో 397 పరుగులు సాధించాడు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బంది పడుతోంది. కెప్టెన్ సంజు శాంసన్ కూడా గాయం కారణంగా అనని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు.

జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463



## పిల్లలను కనడం...ఓ పెద్ద టాస్క్: దీపిక

బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క-టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. ’పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి’ అని దీపికా చెప్పుకొచ్చింది.



## పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్

వీరిని వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం భారత్ చేపట్టిన ’ఆపరేషన్ సిందూర్’పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీగాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.



## నా మహాభారతంలో నేనే కృష్ణుడిని

### మనసులో మాట వెల్లడించిన అమిర్ ఖాన్

మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమిర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమిర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమిర్ ఖాన్. ’ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను’ అంటూ చెప్పుకొచ్చాడు అమిర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.



## ఇట్స్ న్యూ బిగినింగ్..సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ’ ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ‘ అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. ’సినిమా బండి’ ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా ’సినిమా బండి’ కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

## షర్ట్ లేకుండా ఫైట్? పవన్ కల్యాణ్..


షర్ట్ లేకుండా ఫైట్? పవన్ కల్యాణ్.. థియేటర్లు మొత్తం తగలబెట్టేసేలా ఉన్నాడుగా!పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా.. ‘సాహెూ’ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో భారీ యాక్షన్ డ్రామా ఓజీ తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ‘ఆర్ఆర్ఆర్’ చిత్రాన్ని నిర్మించిన డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హస్మి ప్రతినాయకుడు. తమన్ సంగీతం అందిస్తున్నాడు.ఇంకా టైటిల్ ఖరారు



చేయని ఈ సినిమా ‘ఓజీ’(ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) పేరుతో బాగా ప్రాచుర్యం పొందింది. షూటింగ్ ప్రారంభించి ఏడాది పూర్తై తదుపరి అప్డేట్ గురించి ఇప్పటివరకు తెలియకున్నా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రంపై ఆకాశన్నంటిన అంచనాలు ఉన్నాయి. ఇటీవలే పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేయడంతో ఇప్పుడు మరోసారి ఓసినిమా వార్తల్లోకి వచ్చింది.

## హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి

### జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో ‘కమింగ్ సూన్‘ అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది.